పలకరించిన ప్రకృతి

కె. జానకిరామ్ పట్నాయక్

నరహరి వివాహం సంగతి ఆ వూరంతా అల్లుకుపోయింది! విన్నవాళ్లంతా విస్తుపోయారు! ఎవరినోట విన్నా "నరహరికి పెళ్లట!" అన్నమాట తప్పించి వేరే లేదు.

నరహరికి పెద్ద దిగువలేదు మంచి సంస్కారం లేదు. అందం లేదు ఆస్తి లేదు ఇన్నీ లేనివానికి ఈ రోజుల్లో ఎవరు పిల్లనిస్తారు?. అందుకే అతనికి వివాహం అనే సరికి అందరూ అంతగా ఆశ్చర్యపోయారు!

మురహరి మాత్రం తమ్మునికి ఇరవయ్యోయేడు వచ్చిందనేసరికి సంబంధాలకోసం గాలించాడు ఏదో తమకు తగ్గది దొరకదా అని ఆశించాడు కాని నాలుగు సంవత్సరాల ప్రయత్నమూ వృథా అయిపోయింది!

అయితే తలవని తలంపుగా పక్కవూరి నుంచి యశోదమ్మ పంపిన పేరయ్యవచ్చి మురహరితో నాలుగు మాటలూ ఆడినాడు–

"మురహరిగారూ! మీ తమ్ముడు విషయంలో యశోదమ్మకు అన్ని సంగతులూ తెలుసు ఆమెకు కావల్సిందంతా సాంప్రదాయం! ఆమీద యీడు జోడూ, సద్గుణాలూన్నూ!..అంతే! మిగిలినవాటితో ఆమెకు ప్రమేయం లేదు. ఇంతకూ ఆమె కెవరున్నారని? ముగ్గు రాడపిల్లల కిదివరకే పెళ్లిళ్ళయిపోయి, వాళ్ళ బతుకులు వాళ్లు హాయిగా బతుకుతున్నారు. నాలుగోది యీ పిల్ల! దీన్ని బయటికి పంపివేసే ఉద్దేశమే ఉంటే మూడేళ్లక్రితమే ముడిపడిపోయి ఉన్ను! కాని ఆవిడకా అభిప్రాయం లేదు దేవుడిచ్చినమట్టూ ఏదో యింత వసతి ఉంది! . పదెకరాల పల్లం, ఆరెకరాల పల్లెగెడ్డ మెట్టూ, ఐదువేలు రొఖ్ఖం ఆస్తీ, మూడు గదుల పెంకుటిల్లూ, నాలుగు గదుల పూరిల్లూ, బండీ, బక్కా మొత్తం మీద అనుకోవాల్సొస్తే పూర్తైన సంసారమే! దీన్నంతటినీ ఆమె నెత్తిని పెట్టుకు పోగలదా? ఇప్పటి కప్పుడే అరవయ్యో పడి వచ్చింది! ఏదో పూర్వపు మనిషి గనక కాస్త పటుత్వంగా ఉంది! కాని యీ బతుకులకం తకొనా? .. ఇవ్వాళున్నవాడు మళ్ళీ గడియకు కనిపించకుండా పోతున్నాడు!...అందుకని ఆ పిల్లను ఒకయ్య చేతిలో ఉంచి, వాళ్లమీద ఈ సంసారం వదిలి 'కృష్ణా రామా' అనుకుంటూ కాలం గడిపేద్దామని ఆమె ఉద్దేశం! అయితే యింతకాలమూ ఆమెకు నచ్చిన కుఱ్ఱాడు దొరకలేదు. నాలుగూ కలిగిన వాడైతే తగిన బాధ్యత తీసుకోడని, కాస్త లేమింటి పిల్లాడూ, బుద్ధిమంతుడూ కోసం తాపత్రయపడ్డది. బాగుగనే మీ తమ్ముడున్నాడని విన్నది ఇష్టపడిపోయింది.."

పేరయ్య చెప్పిన మాటలు విని మురహరి లోలోపల గొప్పగా ఆనందించాడు. బయటికిమాత్రం కాస్త బెట్టు చూపించి "అంతా బాగానే ఉంది . కానీ.. ఇల్లరికం అనేసే కాస్త—"

మాట పూర్తికానివ్వకుండానే పేరయ్య అందుకున్నాడు. "అబ్బే! అదేం వన్నమాట? పేరుకుమాత్రం యిల్లరికం! కాని ఆ యింటి సర్వాధికారాలూ మీవాడివే! అయినా ఆ కుఱ్ఱాయిమీద అజమాయిషీ చేయడానికింకెవరున్నారు? ఉన్న ఆ యిద్దరూ ఆడవాళ్లు! ఒకరు అత్త, రెండోది భార్య! ..కాగా ఇంకోమాట! ఆ ముసలిది ముట్టూ పడిపోయాక ఆస్తిపాస్తులంతా మీ వాడిపేర రాసేస్తారు, మీరు మరోలా అనుకోకుండా 'ఊఁ' అంగురూ, ఆవిడతో చెప్పి ముహూర్తం నిశ్చయపరుస్తాను!. మరో ముఖ్యవిషయం!.. పెళ్ళిలో ఉభయ ఖర్చులూ ఆవిడవే!...ఆలస్యం చెయ్యకండి!" అన్నాడు.

చిర్నవ్వుతో మురహరి తల వూపాడు. పేరయ్య వెళిపోయాడు.

ఆ దే నెలలో యశోదమ్మ అన్ని ఖర్చులూ పెట్టుకొని నరహరినీ లేబీనీ ఒక సూత్రంలో బంధించి వేసింది! .

* * *

పదిహేను రోజుల పట్టుకూ నరహరికి అత్తవారింట్లో బాగా మర్యాదలు జరిగాయి! కాని యీ వ్యవధిలో ఒకసారయినా భార్యదర్శనం లభించింది కాదు!

ఒకనాటి మధ్యాహ్నం అమ్మలక్కలు నలుగురూ చేరి యశోదమ్మ యింట్లో పురాణం వేశారు. మాటల సందర్భంలో లేబీ విషయం వచ్చింది—

"యశోదమ్మా! ఎంతిదైనా యిలాంటి సమ్మంధం గాలించి తెచ్చావేవిటమ్మా, లోకం గొడ్డుపోయినట్టు?" అన్నది ఒకావిడ!

"ఏఁవయిందేవిటి?" అన్నది యింకో యిల్లాలు ఏమీ తెలీనట్టు.

"ఉత్తి బడుద్ధాయి సంబంధమమ్మా!"

"బడుద్ధాయి సమ్మంధం కాదు గాని...ఆ అల్లుడికి రూపురేఖ లేసే లేవు సరికదా చదువూ సంధ్యా ఉన్నట్టయినా లేదు."

"ఏదో ప్రయిమరీ ప్యాసయాడటగా?"

"ఇంతకూ లేబీ యిష్టపడ్డదా అని?"

"తల్లి ఇష్టపడ్డప్పుడు లేబీ ఇష్టపడితే యేం? లేకపోతే యేం."

"ఇంతకూ ఋణానుబంధమ్మరా! ఎంతను కుంటే ఏం లాభం?"

యశోదమ్మ ఎవరికీ ఏమీ జవాబివ్వలేదు. కాని మనసులోమాత్రం మథనపడిపోయింది– "నిజఁవే! ఇల్లరికాని కెవరూ ఒప్పుకోరని యీ దరిద్రుణ్ణి యింటిమీదను తెచ్చుకున్నాను. పిల్లదాని గొంతుకు తెగని కత్తితో కోసివేశాను—

లేబికి పెళ్ళినాటికి పదహారు వెళ్ళి పదిహేడేళ్ళొచ్చాయ్. పెద్ద నాగరికతా, చదువూ లేకపోయినా, సంసార పక్షానికి కావల్సిన శిక్షణ వుంది!...కాని ఆమెకు నరహరి పొడ అంటే సుతరామూ కిట్టలేదు. బావలు ముగ్గురూ పట్నవాసస్థులు! నాగరికులు! ఉద్యోగస్థులు! ... తనూ అలాంటి పట్నవాసస్థుణ్ణే పెళ్లాడి దర్జా చలాయిస్తా ననుకొని గాలిలో మేడలు కట్టింది! కాని అనుకోకుండా ఆ మేడలు ఒక్కసారిగా కూలిపోయాయ్! ఆశలన్నీ నాశనమై పోయాయ్! చెప్పుకోలేని వ్యథలో పడిపోయింది!...దాంతో ఆమెలోని ప్రకృతి మూగపోయింది!

నరహరికి అత్తగారి అంతస్థూ, భార్య జడ ప్రకృతీ క్రమక్రమంగా అవగాహన కాజొచ్చాయి. కాని యేం చేస్తాడు? ముక్కున పేనులా ఉండిపోయాడు!

నెలరోజులు దాటిందో లేదో యావత్తు వ్యవసాయపు పనులూ నరహరి నెత్తిని పడ్డాయి. కోడి కూసిందీ అనేసరికి భుజం



★ పలకరించిన ప్రకృతి ★

మీద నాగలీ, ఎదురుగా యెద్దుల జతా, చేతిని దద్దిమూటతో పొలానికి పోతాడు. తిరుగా రెండుగంటల కొస్తాడు. అప్పటికి అత్తగారూ, భార్యా భోజనాలు కానిచ్చేసుకొని నిద్రపోతూండడమో, పొరుగు పెత్తనాలు పెత్తిని వేసుకొనేందుకు పోవడమో— చేస్తుంటారు! ఎప్పుడో వాసరాటు తప్పితే నేగాని లేకపోతే సామాన్యంగా నరహరే వడ్డించుకు తింటుంటాడు. రాత్రి వేళ మాత్రం తప్పని సరిగా యశోదమ్మ యింత ముద్ద వేసేస్తుంటుంది. బేబీ మాటవరసకైనా గ్లాసెడు మంచినీళ్లందించిన పాపాన పోలేదు!

నరహరి అనాగరికుడే! అశిక్షితుడే! అస్వతంత్రుడే! అనాకారే!...కాని యువకుడు! పాతికేళ్ల యవ్వనం మిసమిసలాడుతూ అతనిలో పెల్లుబుకుతున్నది! ఆ హృదయంలో కోరికలు ఉవ్వెత్తున లేచిపడుతున్నవి!......అయితే యేం లాభం?...తన స్థితి ఎవరు గమనిస్తారు?... తనకూ, ఆ యింట్లో వున్న పాలికాపుకూ భేదం లేదు. కాదు కాదు......ఆ పాలికాపుతో బేబీ మాటాడుతున్నది! గసురుకొంటున్నది!... అప్పటప్పటా నవ్వుతూ పరాచికాలాడుతున్నది!...కాని తనపట్ల మాత్రం?...కన్నెత్తిమాడనైనా చూడదు!

ఐదారుసార్లు బేబీ ఒంటరిగా ఉండటం గమనించి నరహరి పలకరించాడు. కాని జవాబు దొరకలేదు. ఒకనాడు సాహసించి ఆమె తోవ కడ్డంగా నిల్చుని "బేబీ! కాస్త మంచినీళ్లియ్యవూ?" అని అడిగాడు. ఆమె మాటాడలేదు. తప్పుకోబోయింది. నరహరి అడ్డుకొని "మాటాడితే ముత్యాలు రాలిపోతాయా?" అన్నాడు నవ్వుతూ! ఆమె జవాబివ్వలేదు! నిల్చుండిపోయింది.

"ఏం బేబీ! నీళ్లివ్వవూ?" అన్నాడు నరహరి.కాస్త ముందుకు వెళ్లి.

"వెళ్లి తీసుకోరాదూ?" బేబీ అన్నది కోపంగా, అతనివేపు చూడకుండానే!

"అబ్బ!...ఎలానో మాటాడేవ్?"... అంతే చాలు!...కాని నీ చేత్తో కాసిని నీళ్లిస్తే—" అన్నాడు అడ్డంగా నిల్చుని!

"తోవ యిస్తే పోతాను!" అన్నది బేబీ చిరాగ్గా.

"ఊఁహూఁ! నీళ్లిస్తేనే తోవ యిచ్చేది!" అని నరహరి చేతులు బారచాచాడు.

"ఓ యమ్మో! పరాగం ముదురుతుందే?...తోవ యివ్వకపోతే అమ్మను కేక వేస్తాను" అన్నది అదే స్వరంతో!

నరహరి పక్కకు తప్పుకొని "పోనీలే! ఏదో యీ పాటయినా మాటాడేవ్!" అన్నాడు దీనంగా చూస్తూ!

అనుకోకుండానే బేబీకూడ నరహరివేపు చూసింది. అతని కళ్లల్లోనూ, ముఖంలోనూ, ఆమె ఏం గమనించిందో కాని పది సెకండ్ల కాలం అలా చూస్తూ ఉండిపోయింది! తరువాత తల వంచుకొని విసవిస నడిచిపోయింది!

ఆమాత్రం దానికే నరహరి స్వర్గం దొరికినట్టు పొంగిపోయాడు. బేబీకి తనమీద ప్రేమ వుందనీ, తల్లి పడనివ్వడం లేదనీ అనుకున్నాడు! ఏనాటికైనా బేబీ తనకు కాకపోదని ఆశ పెట్టుకున్నాడు.

తదాది ప్రతి రాత్రీ అతను చాలవరకు మేలుకొని ఉంటున్నాడు. ఏదో అజ్ఞాతవాణి చెవిలో "ఈ రాత్రి గొప్ప వింత జరుగుతుంది......ఆ ముసల్ది నిద్రపోయాక...గది తలుపులు నిశ్శబ్దంగా విడిపోతవి...ఊపిరి బిగబట్టుకుంటూ......బరువైన అడుగుల్తో...ఒక వ్యక్తి వస్తుంది.. మెల్ల మెల్లగా...నీ పక్కకు చేరుకుంటుంది...చేరుకొని .... చేరుకొని..." గుసగుసలాడుతున్నట్టు అతను ఊహిస్తూండేవాడు. ఆ మధుర సంఘటనకోసం, ఆ సుఖానుభూతికోసం, ఆ ప్రకృతి పలకరింపుకోసం ఆశతో, ఆకలితో, అభిలాషతో ద్వారంవేపు రెప్పవాల్చకుండా చూస్తూ, చూస్తూ తెల్లవార్చేస్తున్నాడు! కాని—ఏనాటికీ ఆ యాశ, ఆకలి, అభిలాష తీరటం కనిపించలేదు! అతనిలో ఓర్పూ, శాంతమూ రోజు రోజుకూ కరిగిపోసాగినయ్! అణగారి వున్న విప్లవశక్తి మెల్ల మెల్లగా తలచూపనారంభించింది.

* * *

ఒకనాటి మధ్యాహ్నం పొలంనుంచి భోజనానికి నరహరి యింటికి వచ్చాడు. బయట వరండాలో తన మాండో వృద్ధుడు కూచొని ఉన్నాడు. అతనికి ఎదురుగా అత్తా, పక్కను భార్యా ఉన్నారు. ఏవో కబుర్లాడుతూ నవ్వుకుంటున్నారు.

బేబీ, బావను అంటిపెట్టుకొని కూర్చుని ఉల్లాసంగా ఉండటంచూసి నరహరి క్రోధంతో పిచ్చివాడయిపోయాడు. అతనిలో పౌరుషశక్తి ఒక్కసారి విజృంభించింది. రెండడుగుల్లో వరండా సమీపించి "బేబీ! అక్కణ్ణుంచి లేస్తావా? లేక దుమ్ములు విరగతిన్నమన్నావా?...పరాయి మగాణ్ణి అలా అంటిపెట్టుకూర్చోవటానికి సిగ్గులేదూ?" అని గర్జించాడు.

ఆ కోపమూ ఆకారమూ చూడ్డానికదే తొలిసారి యేమో నిజంగా బేబీ హడలెత్తిపోయింది. లేచి మెల్లిగా యింట్లోకి జారుకుంది. కాని ఆ పట్నవాసపు వృద్ధుడు అత్తగారి ఆసరా, నరహరి పరిస్థితీ చూసుకొని "బేబీ! ఇలా వచ్చి కూచో! ఏ మేం చేస్తాడో చూస్తాను!" అన్నాడు గంభీరంగా!

"చూడాలని ఉంటే ఇలారా! ఒక గుద్దుతో మంచినీళ్ళడక్కుండా నీ తాతలి కలుసుకు నేట్లు చేస్తాను!...మగతనంవుంటే అరుగు దిగిరా!" అని కట్టుకున్న పంచ ఎగగట్టి ముందుకు రెండడుగులు వేశాడు నరహరి.

అతని మాటల్లోని పటుత్వాన్నీ భయంకరమైన రూపాన్నీ గమనించి ఆ ప్రగల్భాలరాయుడు నోటమాట లేకుండా లోనికిపోతున్న అత్తగారి వెనక పడ్డాడు! నరహరి వచ్చిన తోవనే వెళ్ళిపోయాడు.

బావగారి వైఖరి, పొలానికి పోతున్న నరహరినీ చూసి బేబీ ఏమనుకున్నదో, సన్నగా నవ్వి వూరుకుంది.

ఆ సాయంత్రం ఆ నాగరికుడు పట్నానికి ప్రయాణం కట్టాడు. వెళ్లిపోయే ముందు అత్తగారితో నాలుగు మాటలూ ఖచ్చితంగా వెళ్లబలికాడు—

"ఈ పశువును బేబీకి అంటకట్టవద్దని మేమెంత మొత్తుకున్నా విన్నారుకారు. అందుకనే వివాహానికి మేమెవరమూ రాలేదు. అయినప్పటికీ మీరు మీపని చేసివేశారు...ఇల్లరికం ఉంటాడని మహా వుబలాటపడిపోయారు!...వీడు ఒట్టి మూర్ఖుడు! పశువు! దుర్మార్గుడు! ద్రోహి!...ఈ అస్తిపాస్తి చేజిక్కించుకొనేవరకూ పిల్లిలా నక్కి ఉంటాడు! తరువాత గొంతుముడికొతికి ప్రాణాలు తీసేస్తాడు!...నా మాట వినండి! ఇప్పుడైనా ఏమీ మించిపోలేదు! వీలయినంత త్వరలో వీణ్ణి సాగనంపేస్తే తరువాత సంగతి ఆలోచించుకుందాం!"

ఆ మాటలన్నిటినీ యశోదమ్మ శాంతంగా విని, తలూపి యిలా అన్నది—

"నువ్వన్నది నిజఁవే నాయనా!......

రవి టాయిలెట్స్

అందమును,
వర్చస్సును

సోల్ ఏజంట్లు:—
ది న్యూ స్టార్ & కో., మద్రాసు-21.

తేలిక గోతిలో పడ్డాం! హానను పెంచితే గండపుతుం దనుకో లేదు. బుద్ధి పొరపాటున యీ తద్దినం కొని నెత్తిని పెట్టుకున్నాం!.. నువ్వన్నట్టు ఇప్పుడైనా యేమీ మిగిలి పోలేదు. అందుకనే ఆ రాతకోతలు జరిపించలేదు. మొదటినుంచీ విడంటే బేబీకి యిష్టం లేదు. ఏదో నామీదున్న భయభక్తులు కొద్దీ యిలాగైనా వుంటున్నది. లేకపోతే ఆనాడే మనువు తెంచేసుకుపోయివున్ను!... సరే! ముందుగా వాడు తర్లిపోనీ! పై విషయాలు తరువాత చూసుకుందాం!"

ఈ సంభాషణ అంతా బేబీ విన్నది. దాంట్లో ఏమీ జోక్యం కలిగించుకో లేదు.

ఆనాటినుంచీ యశోదమ్మ నరహరితో మాటాడ్డం పూర్తిగా మానేసింది. మునపటికన్నా నీచంగా చూడ్డం మొదలుపెట్టింది. బేబీని అతని చూపుమేరల్లోనికి పోనివ్వడం లేదు.

ఈ దుర్వ్యవహారం, నరహరిలో ఉన్న కాస్త సహనాన్నీ ఖూనీ చేసి, పౌరుషాన్ని పూర్తిగా రెచ్చగొట్టింది!

'కేవలం పొట్టకోసం యిలాంటి నరకం అనుభవించాలీ అంటే కావల్సినంత లోకం ఉంది!' అనుకుంటూ నరహరి, అత్తగారు ఉద్వాసన చెప్పకముందే వెళ్ళిపో నిశ్చయించుకున్నాడు.

మూడోనాటి సాయంత్రం ఆమెతో ప్రసంగించాడు—

"నేను మా వూరు వెళ్లిపోతాను!"

యశోదమ్మ జవాబివ్వలేదు.

"బేబీని తోడ్కుకుపోతాను!"

"వీలుపడదు!" ముఖం తిప్పుకొని కటువుగ్గా అన్నది.

"ఎందుకు?"

"ఎందుకేమిటి? నా యిష్టం!"

"మీ యిష్టా యిష్టాలు పెళ్ళినాడే తీరిపోయాయ్! ఇప్పుడు నా యిష్టం!"

"నీ యిష్టాన్ని నీదగ్గరే వుంచుకో!"

"సరే! రాసిస్తామన్న ఆస్తిసంగతేమంటారు?"

"నీకా?...ఏమాస్తి?"

"పెళ్ళినాడిస్తామన్నది!"

"పూరిపుల్లయినా యిచ్చేదిలేదు!"

"మీ కిది న్యాయంగా కనిపిస్తుందా?"

"న్యాయం, అన్యాయం తరవాత మాట! నా కిష్టంలేదు! ఇవ్వను! మా పెట్టుపోతల్లో ఉండాలంటే ఉండు!...లేకపోతే ఎటు పోతావో పో!"

"మీరా మాటనక్కర్లేదు. నాకు నేనై వెళ్ళిపోతానని చెప్పటానికే వచ్చాను! కాని బేబీనిమాత్రం తీసుకుపోతాను."

"అది వీలుపడదని యిదివరకే చెప్పాను!"

"బేబీ వస్తానంటే?"

"బేబీయా?... వస్తానంటుందా?... నీతోనా?...చాల్చాలు! ఇక వెళ్లు!"

నరహరి జవాబివ్వలేదు. వంటింటి ద్వారంవద్దనుంచి అంతా వింటున్న బేబీ వేపు చూశాడు. బేబీకూడ అతనివేపు చూసింది. ఆ చూపుల్లో ఏదో వింత అనుభూతి గోచరించింది. లేచి బయటికి వెళ్ళిపోయాడు!

రెండురోజులు యథాప్రకారం గడిచిపోయింది. ఏదైనా కొత్తసంఘటన ఘటిస్తుందని ఆశిస్తున్న నరహరికి పూర్తిగా నిరాశ కలిగింది! దాంతో అతను అక్కణ్ణుంచి శాశ్వతంగా తప్పుకో నిశ్చయించాడు!.... కాని వెళ్లిపోయేముందు ఎలాగైనా బేబీతో ఒంటరిగా కలిసి, ఒకటి రెండు మాటలాడి మరీ పోదామనుకున్నాడు.

తెలుగు ఆంగ్లభాషా బోధిని



తెలుగు చదువతెలిసినవారెల్లరు ఈపుస్తకంతో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషుభాష సులభంగా, చదువను, వ్రాయను, మాట్లాడను, ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం నేర్చుకోవచ్చును. ఒక పెద్దక్యాలికో బైండు పుస్తకం రు. 5/- వి. పి.పిరు. 1-2-0.

కొక్కోకము: ఇది అసలైన కొక్కోక గ్రంథము ఫోటోలతో నున్నది— రు. 1/- వి. పి. రు. 0-12-0

Vani Book Depot. P.B. No. 239, Madras-1

ఆంధ్ర ఏజెంట్లు: మెసర్సు పి. ఆర్. ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

★ ఏలకరించిన ప్రకృతి ★

ఆనాటి రాత్రి అతనికి నిద్రపట్టలేదు. సమయంకోసం కాచుకూర్చున్నాడు.

పెరటి తలుపు తీసిన శబ్దమైంది. వెంటనే అతడు లేచి మెల్ల మెల్లగా అడుగులు వేసుకుంటూ అటువేపు వెళ్ళాడు. అత్తగారు లాంతరూ, చెంబూ పట్టుకొని పెరటివేపు పోతూండడం గమనించి అతను ఆ గదిలో దూరి లోనుండి గడియ వేశాడు.

బేబీ మెలకువగా ఉంది. గడియ చప్పుడు విని "అమ్మా!" అని కేక వేసింది. నరహరి చప్పున బేబీదగ్గఱకు వెళ్ళి "కేకలు వెయ్యకు బేబీ! నేను నరహరిని! నిన్నేమీ చెయ్యను! రెండు మాటలు చెప్పిపోదా(మని వచ్చాను! కాస్త ఓపికపట్టి విను! తరవాత వెళ్ళిపోతాను!...మరి యీ జన్మలో మీ గడప తొక్కను!" అన్నాడు. బేబీ ఏమీ అనలేదు!

కొంతసేపటికి యశోదమ్మ వచ్చింది. తలుపుతోసింది. లోపల గడియ వేసివుండటం గమనించింది. "బేబీ! తలుపు తియ్యమ్మా!" అని పిల్చింది.

లోనుంచి జవాబు రాలేదు.

'నిద్ర పట్టిపోయిందేమో? అంగటినుంచి పిలిస్తే పిలుపు వేగిరం అందుతుంది' అనుకుంటూ ఆమె అటువేపు వెళ్లి తలుపుమీద చేయివేస్తూ, నరహరి పరున్న కొట్టుగది లోకి తొంగిచూసింది. నరహరి లేడు. పక్కమాత్రం పరిచింది పరిచినట్టే ఉంది!

యశోదమ్మకు అనుమానం వేసింది. గబగబ తలుపుమీద కొడుతూ, "బేబీ! బేబీ!" అని పిల్చింది.

లోనుంచి జవాబు రాలేదు.

కాస్త స్వరం హెచ్చించి "తలుపు తియ్యవే బేబీ!" అంటూ దబదబబాదింది.

లోనుంచి జవాబు రాలేదు.

దానితో ఆమె బేజారెత్తిపోయింది. నరహరి లోపల(ప వేసించి బేబీని గొంతు నులిమి చంపివేస్తున్నాడేమో అన్న అనుమానం ఆమెకు కలిగి యేడుపు లంకించుకుంది. తలుపుమీద బాదుతూ "అయ్యో కూతురా! నా తల్లీ! పలకవేమే అమ్మా?"అని రాగాలు తీయనారంభించింది.

అంతలో 'ధడాల్' మనే శబ్దంతో గడియ తీసి, తలుపు సగం తెరిచి తోవ కడ్డంగా బేబీ నిల్చొని "అర్ధరాత్రప్పుడు యీ గోల ఏ(విటమ్మా? ఎవరైనా వింటే నవ్విపోతా రన్నది కూడా లేదా?...... అయినా యింత వయసొచ్చిందన్నమాటే గాని లోకజ్ఞానం పిసరంతయినా లేదమ్మా నీకు!" అన్నది.

"బతికే వున్నావా నా తల్లీ?.......నా దిక్కులేనీ?" అని దీర్ఘంగా రాగంతీసింది యశోదమ్మ.

"ఎవరికి?" అన్నది బేబీ నవ్వుతూ!

"వాడే నే...నరహరి!"

"వారితో నీకేం పని?" సన్నగా

బుక్ సెల్లర్సు :: న్యూస్ ఏజంట్లు, 500 కాపీలకు రు. 85 లు లాభించే అవకాశం.

"బాల మాంత్రికుడు"

చతుర్వర్ణముఖచిత్రం • రెండురంగులముద్రణ శాంపిల్‌కి 0 9 0; 5 కాపీలకి 2-4-0 పంపాలి రాధారమణ్ కార్యాలయం, పాలకొల్లు.

శరత్ సాహిత్యము

40 విడి పుస్తకాలుగానూ ముచ్చటగొలిపే రెండుగల **14** సంపుటములుగాను వచ్చాయి. సెట్టు రు. **72-8-0**

ఇంకా ఇతర వివరాలకు

దేశకవితామండలి. విజయవాడ-2

దాంపత్య రహస్యము

పటములతో 264 పుటలుగలది. రు 2/- పోస్టుఖర్చు అ. 12, 'కామకళా రంగము' అను కోక్కోకము పటములతో రు. 1/4- పోష్టుఖర్చు అ. 10, రెండు తీసికొను వారికి పోస్టేజి అ. 14. D.S. మిత్రా & కో., 26 బీటు, సాకారు పేట మద్రాసు1.

---

21 Persons are awarded prizes in our Competition No. 43. 1st prize 2, 3rd prize 11 and 4th prize 8 persons. Full particulars against 0—4—0 annas stamps.

గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 628. పోటి నెం. 45

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును ప్రధమ బహుమతి ఆల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500 మూడవ బహుమతి మొదటి ఒక్క లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబరు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యేమైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

123	129	126	124
120	130	133	119
132	118	121	131
127	125	122	128

We hereby certify that the above is the solution in original deposited with us of Raising Competitions No. 43 on 23/6/55 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.

అఖరు తేది 12-8-55 ఫలితములు 27-8-55

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/-; 14 ఎంట్రీలకు రు. 10/-.

522

సొల్వు చేయవలసిన విధానము :—ఈ చదరములో 118 నుండి 133 వరకు గల అంకెలు నిలువునా అయినాగాని అడ్డముగా ఎటు కూడినా 522 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకమారే వాడాలి. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తమ పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారము వకు జతపరుచు కూపనులో సొమ్ము పంపువారు తమపేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు, కట్టుబడ్డమైనది. 0-4-0 స్టాంపులు పంపినచో పోస్టులో ఫలితములలిస్టు పంపబడును. మా ప్రత్యేకయాలు, పరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 45, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.

ఆశ్చర్యంతో ఎదురు ప్రశ్న వేసింది శేషీ!

"ఇదేమిటే యీ విడ్డూరం? అడిగిన దానికి జవాబివ్వకుండా ఈ అడ్డుప్రశ్న లేమిటే?"

"విడ్డూరాని కేముందండీ అత్తగారూ?.. మీరు యివాల్టినుంచీ ఆ కొట్టుగదిలో హాయిగా "కృష్ణా, రామా" అనుకొంటూ ఉండండి!" అన్నాడు నరహరి, శేషీ భుజం మీద చేయివేసి!

"ఆఁ?" అంటూ యశోదమ్మ నోరావలించుకుంటూ ఒక గడియ నిల్చుండిపోయింది.

తరువాత "అలాగే నాయనా! అలాగే" అంటూ కొట్టుగదివేపు తోవతీసింది.

తలుపుపడ్డ శబ్దమూ, గడియ వేసిన చప్పుడూ, వెనువెంటనే శేషీ నరహరుల నవ్వులూ వింటూ యశోదమ్మ పక్కమీదకు చేరుకుంది. ★